

కార్యకర్తలతో కలిసి నినాదాలు చేస్తున్న రవిచంద్ర

## రెడ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలి

మరిపెడ, నవంబర్ 6 : డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మేజార్టీతో గెలిపించుకోవడం కోసం యువకులు అంకితభావంతో పని చేయాలని బీఆర్ఎస్ యువనేత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని తన కార్యాలయంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజల మధ్య అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ భారీ మేజార్టీతో గెలిపించుకోవాల్సినవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్‌చార్జిలు చురుగ్గా పని చేయాలన్నారు. విపక్ష పార్టీల అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు.

### ఓటు వేయకపోతే సామాజిక నేరం..

మహబూబాబాద్, నవంబర్ 6 : ఓటు హక్కు పొందడం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం అత్యంత బాధాకరమని, అది సామాజిక నేరంగా పరిగణిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక పేర్కొన్నారు. సోమవారం ఐడీవోసీలోని గార్డెన్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన యంగ్ ఓటర్స్ అవేర్నెస్ క్యాంప్ సమావేశంలో డోర్నకల్ నుంచి 20 మంది అంబాసిడర్లు, హమబూబాబాద్ నుంచి 26 మంది అంబాసిడర్లు పాల్గొనగా ఓటర్ చైతన్యంపై (ఎస్టీ) కోయ బాషలో రూపొందించిన సీడీని కలెక్టర్ శశాంక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఓటు హక్కు పొందడంలో చూపిస్తున్న చొరవను అభినందిస్తూ సమాజంలో వేగంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్న సమాచారాన్ని తీసుకెళ్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. భారతదేశంలో 141 కోట్ల జనాభాలో 70 శాతం మాత్రమే ఓటర్లున్నారని తెలిపారు. ప్రతి వంద మందికి 18 ఏళ్లు దాటిన వాళ్లు 70 శాతం ఓటు హక్కు పొందారన్నారు. ఓటు హక్కు నమోదు శాతం మాత్రం 95 శాతం పెరిగిందని వెల్లడించారు. అనంతరం యువతకు బ్యాడ్జీలను, జ్ఞాపికలను అందించి అభినందించారు. అదపనపు కలెక్టర్ డేవిడ్, డీఆర్డీవో సన్యాసయ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి పాల్గొన్నారు.



నగరంపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై సాంబమూర్తి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### గణపురం ఎస్సై సాంబమూర్తి

గణపురం, నవంబర్ 6 : మండలంలోని గ్రామాల్లో ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసకుంటామని ఎస్సై మచ్చ సాంబమూర్తి హెచ్చరించారు. సోమవారం నగరంపల్లి, బుర్రకాయల గూడెం, అప్పయ్యపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని ప్రజలతో పోలీసులు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లోకి ఎన్నికల ప్రచారానికి వచ్చినవారితో గొడవ పడొద్దని, వ్యక్తిగతంగా దూషించవద్దన్నారు. ఈనెల 30న ప్రజలంతా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## బీఆర్ఎస్ 23వ వార్డు అధ్యక్షుడిగా నాగరాజు

కృష్ణకాలనీ, నవంబర్ 6 : భూపాలపల్లి మున్సిపాలిటీ 23వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడిగా పెసరు నాగరాజును నియమించినట్లు అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెసరు నాగరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం సైనికుడిలా పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, సహకరించిన కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్ మేకల రజితా మల్లేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు పటేల్, బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా..

- కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- మండలంలోని గ్రామాల్లో ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



బడే నాగజ్యోతికి బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

గంగారం, నవంబర్ 6: మండల పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో సోమవారం ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. బతుకమ్మలతో డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ మహిళలు మంగళహారతి పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం నాగజ్యోతి సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమైక్య పాలనలో చాలా కోల్పోయాని, కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దని సూచించారు. ఆయా పార్టీలు ప్రకటించే గ్యారెంటీలేని హామీలపై ప్రజలకు నమ్మకం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారందరికీ సన్నబియ్యం, ఆరోగ్య బీమా, రూ.400లకే గ్యాస్, అర్హులైన మహిళలకు రూ.3000 జీనవన భృతి, పింఛన్లు పెంచి ఇస్తానని పేర్కొన్నట్లు తెలిపారు. అనంతరం కోమట్లగూడెం కోదండ రామాలయంలో అర్చకులు బడే నాగజ్యోతి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. కాగా, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలను నుంచి యువత, మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నాగజ్యోతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి కష్టసుఖాల్లో తోడంటానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, మండలాధ్యక్షుడు ఇర్ప సూరయ్య, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, సర్పంచులు గొగ్గల సుగుణ, ఈసం కాంతారావు, ఈసం రమ, గ్రామ అధ్యక్షుడు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### గిరిజనులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే

ఏజెన్సీ గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చి వాటికి రైతు బంధు, రైతు బీమ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని, రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉండాలని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలకు కోరారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. పునుగొండ్లలో మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు దావాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి స్థానిక మహిళలతో అప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కామారం, బర్లగుంపు, అందుగులగూడెం, మర్రిగూడెం, మహదేవు నిగూడెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆదివాసీ బిడ్డను.. ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజలకు సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చానని, ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగజ్యోతి కోరారు. పల్లెలు అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రజలందరూ ఆలోచన చేసి రైతుల కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తూ, అనేక పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.

# ఓటింగ్ శాతం పెరగాలి

### కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, నవంబర్ 6 : మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతం పెరగాల్సినవసరం ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో పలు అధికారులు సిబ్బంది పాల్గొనగా, కలెక్టర్ స్వీప్ కార్యక్రయాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ఓటు శాతం నమోదు అవుతుందని, ఒక్క మహబూబాబాద్ మున్సిపాలిటీలో మాత్రం 60 శాతంగానే ఓటు నమోదైందన్నారు. ఇది సామాజిక రుగ్మతగా పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు దినసరి పనుల కోసం వలస పోయే ప్రజలు ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ప్రలోభాలకు లొంగిపోవద్దని, ఐదేళ్ల భవిష్యత్ తాత్కాలిక తాయిలాలకు తాకట్టు పెట్టడం సమంజసం కాదన్నారు. మనం కోరుకున్న భవిష్యత్ పురోగతి, ఆశలు అనుకున్నట్లు నెరవేరాలంటే మన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 283 పోలింగ్ కేంద్రాలుండగా, అందులో 113 పోలింగ్ స్టేషన్లు మహబూబాబాద్ మండలం, మున్సిపాలిటీలోనే ఉన్నాయన్నారు. 100 శాతం ఓటింగ్ నమోదుకు ప్రతి ఒక్కరూ నైతికంగా బాధ్యత వహించాలని చెప్పారు. అత్యధిక ఓటింగడ్ నమోదుకు చేపట్టిన ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి అండర్‌బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు సాగిందన్నారు. కోర్టు వద్ద ఓటరు నమోదుకు ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమాల ప్లెక్సీల్లో పేర్కొన్న కార్యక్రమాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, సీఈవో రమాదేవి, జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్చి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నర్సింహులపేట, నవంబర్ 6: మిరప తోటలో చీడపీడల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో మిరప తోటను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెల్ల దోమ, పచ్చ దోమ, తామర పురుగులు, నల్లి, రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. రసం పీల్చే పురుగులను ఆకర్షించే అట్టలు తెలుపు, నీలం, పసుపు రంగు అట్టలు ఎకరానికి 16 నుంచి 20 అమర్చుకోవాలనారు. దీని వల్ల 50శాత రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చన్నారు. పెగాసిస్ 40 గ్రాములు లీటర్ నీటికి, వేప నూనె 2ఎంఎల్, 13-0-45 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. స్పైనసైడ్0.3 ఎంఎల్, లేదా అసెతమాప్రైడ్ 0.4 గ్రాములు, లేదా తయోమిత ఎగ్జామ్ 0.4గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. నల్లి నివారణకు ఒబెరాన్ 2 ఎంఎల్ లీటర్ నీటికి లేదా 4.పెగాసిస్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆకు, కాయతొలుచు పురుగు నివారణకు అంప్లిగో 100 ఎంఎల్ ఒక ఎకరానికి లేదా కారాజెన్ 60ఎంఎల్ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రేఖ వెంకన్న, ఎరనాగి భిక్షం, ఏఈవోలు పాల్గొన్నారు.



మిరప తోటను పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ

## ఓటు వజ్రాయుధం

హనుమకొండ, నవంబర్ 6 : ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిందని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి అన్నారు. సోమవారం ఓటు విలువపై హనుమకొండలోని స్వధార్ మహిళా ఆశ్రమంలోని మహిళలకు అనితారెడ్డి అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# మరిపెడలో రెండు నామినేషన్ దాఖలు

మరిపెడ, నవంబర్ 6 : మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో సోమవారం నునావత్ భూపాల్ నాయక్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి, స్వతంత్ర్య అభ్యర్థిగా భూక్యా బాలాజీ నాయక్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింహరావు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో తొరూర్ డీఎస్పీ వెంకటేశ్వర్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మానుకోట నియోజక వర్గం నుంచి ఒక్కరు..

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఉన్న నామినేషన్ కేంద్రంలో మానుకోట నియోజక వర్గం నుంచి నెల్లికుదురు మండలం నైనాల గ్రామం జామతండాకు చెందిన గుగులోత్ శేఖర్ బహుజన సమాజ్ వాది పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉన్నారు.


## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సూరపెల్లి సత్యం**, S/o : **లచ్చయ్య**, **వయస్సు** : 35 సం||లు, **వృత్తి** : చిల్లర వ్యాపారం, **నివాసం** : మరిపెడ గ్రామం, మరిపెడ మండలం, వరంగల్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : గ్రామ పంచాయితి మరిపెడ మండలం, మండల ప్రజా పరిషత్తు మరిపెడ జిల్లా, జిల్లా ప్రజా పరిషత్తు మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్ సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మరిపెడ గ్రామములోని ఖాళీ స్థల సర్వే నెం. 489 మిం||లె|| స్థల విస్తీర్ణం 64 చ||గ|| సమము 53.768 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 296/1990** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: పానుగోతు సర్వన్ స్థలం, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : పానుగోతు సర్వన్ స్థలం, **దక్షిణం** : అమ్మినవారి స్వంత స్థలం.

**జి.హరేందర్ రెడ్డి**
**అడ్వకేట్, ఖమ్మం, సెల్ : 9848022542**